# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, 20 ఆగష్టు, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కేటీఆర్‌వి చిల్లర మాటలు: మధు యాష్కీ

**హైదరాబాద్, ఆగస్టు 19:** సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటు అంశంపై కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. ఇందిర, రాజీవ్.. దేశం కోసం ప్రాణాలర్పించారని, వారి విగ్రహాల ఏర్పాటుపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే ప్రజలు ఊరుకోరని పేర్కొన్నారు. అహంకారాన్ని భరించలేకనే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. అధికారం పోయినా కేటీఆర్‌లో అహంకారం తగ్గలేదని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదేనని, దేశ సమగ్రత, సమైక్యత కోసం ప్రాణాలనూ ధార పోశారని కొనియాడారు. బీఆర్ఎస్ వాళ్లు బీజేపీ పంచన చేరితే తమకు అభ్యంతరం లేదని, రాజీవ్ విగ్రహాన్ని టచ్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.



## రుణమాఫీ కాలేదని అంటే రైతులను అరెస్టు చేస్తారా..?

### మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, ఆగస్టు 19:** రుణమాఫీ కాలేదని అంటే రైతులను అరెస్టు చేస్తారా..? అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆదిలాబాద్ సహా.. ఇతర జిల్లాల్లో అన్నదాతలపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో రుణమాఫీ కోసం నిరసన చేస్తున్న రైతులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పోలీసు యాక్ట్-30 పేరు చెప్పి జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని హుకుం జారీ చేయడం అన్నదాతల హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. రుణమాఫీ జరగక వ్యవసాయ శాఖ కార్యాలయం, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ తిరిగి విసిగిపోయిన రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల నిరసనలు తెలపకుండా రైతులను - మిగతా 2వ పేజీలో

## ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం

### అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా వర్సిటీ
### అన్ని క్రీడా విభాగాలు, శిక్షణ సంస్థలు దాని పరిధిలోకే..
### సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన ఘనత హైదరాబాద్‌కు ఉందని, భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు కూడా వేదికగా మార్చాలని ఆకాంక్షించారు. ఒలింపిక్స్‌లోని ప్రతి క్రీడలో పతకాలు దక్కేలా తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'పై పలు సూచనలు చేశారు. "అన్ని రకాల క్రీడలను, శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందికి తేవడమే స్పోర్ట్స్ వర్సిటీ లక్ష్యం. మన దేశంతోపాటు తెలంగాణ భౌగోళిక పరిస్థితులు, మన శరీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలను గుర్తించాలి. వాటిపై ఉత్సాహమున్న వారిని గుర్తించాలి. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ క్రీడా పాఠశాలలు, అకాడమీలు, శిక్షణ సంస్థలన్నింటినీ క్రీడా వర్సిటీ పరిధిలోకి తీసుకురావాలి. ఇందులో మన క్రీడాకారులు రాణిస్తున్న షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి. అనంతరం... సరైన శిక్షణతో పతకాలు సాధించే అవకాశాలున్న ఆటలను - మిగతా 2వ పేజీలో

## రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్



**హైదరాబాద్:** కాంగ్రెస్ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్, వివేక్ ఠాకుర్, రాజేభోస్లే, బిప్లబ్ కుమార్ దేబ్(భాజపా), మీసా భారతి(ఆర్జేడీ), దీపేంద్రసింగ్ హుడా, కె.సి.వేణు గోపాల్(కాంగ్రెస్) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారంతా రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి భారాస రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు సైతం కాంగ్రెస్‌లో చేరి పదవికి రాజీనామా చేశారు. దాంతో ఈ 12 ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల



## సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహమా?

- మేమొచ్చాకమరోచోటకు రాజీవ్ విగ్రహం
- విమానాశ్రయం పేరునూ తొలగిస్తాం
- మహిళలపై అరాచకాలు.. సీతక్కకు ఇప్పుడు గుర్తొచ్చాయా?
- రాఖీ నాడు కవిత లేకపోవడం బాధాకరం: కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 19:** రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేకంగా స్థలం కేటాయించిందని, ఆ స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి భావించడం తగదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాజీవ్ విగ్రహ ఏర్పాటును ఒప్పుకోబోమని, ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఆందోళనలు చేపడతామన్నారు. న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాల్సిన చోట రాజీవ్ విగ్రహం పెట్టాలనుకోవడం కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనమన్నారు. మాజీ సీఎం అంజయ్యను రాజీవ్‌గాంధీ అవమానించారని, సచివాలయం ఎదుట ఆయన విగ్రహం పెడితే బీఆర్ఎస్ అడ్డుకుంటుందన్నారు. నాలుగేళ్ల తర్వాత - మిగతా 2వ పేజీలో

## రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తాం

- స్పష్టంగా ఉన్న ఖాతాలకు మాఫీ పూర్తయింది
- పరిశీలన అనంతరం ఇతర అకౌంట్లకూ అమలు
- 2 లక్షల పైన ఉంటే.. పైమొత్తం చెల్లిస్తే వెంటనే మాఫీ
- దురుద్దేశంతో విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు
- రైతుల కోసం బీజేపీ ఏమీ చేయలేదు: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, ఆగస్టు 19:** రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు అన్ని వివరాలు సరిగా ఉన్న 22,37,848 ఖాతాలకు రూ.2 లక్షల దాకా రుణ మాఫీ చేశామని తెలిపారు. ఇంకా.. ఆధార్ వివరాలు సరిగా లేని 1.65 లక్షల ఖాతాలు, తప్పులు ఉన్న 1.50 లక్షల ఖాతాలు, రేషన్‌కార్డు లేని 4.83 లక్షల ఖాతాలు, రూ.2 లక్షల పైన రుణాలు కలిగిన 8 లక్షల ఖాతాలకే రుణ మాఫీ ఆగిందని పేర్కొన్నారు. ఈ ఖాతాలకు వెరిఫికేషన్ అనంతరం రుణమాఫీ చేస్తామని చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి రుణమాఫీపై ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రూ.2 లక్షల పైన రుణం తీసుకున్నవారు.. ఆ పైన ఉన్న మొత్తాన్ని చెల్లించిన వెంటనేమాఫీ అమలవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. స్వతంత్ర భారత చరిత్రలో మరే ఇతర రాష్ట్రం ఇవ్వని విధంగా రుణమాఫీ చేశామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మొదటి పంటకాలంలోనే 22,37,848 మందికి రూ.17,933.19 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా.. 2018లో రుణమాఫీలో 2.26 లక్షల ఖాతాలకు చెందిన రూ. 1419 కోట్ల సొమ్ము రిటర్న్ కాగా.. చర్యలేమీ తీసుకోలేదని గుర్తు చేశారు. ఓఆర్ఆర్‌ను అమ్మేసి 2018లో రుణమాఫీ డబ్బులు వేశారని ఆరోపించారు. కాగా, 2024 రుణమాఫీలో 22 వేల ఖాతాలు రిటర్న్ కాగా.. 8 వేల ఖాతాలకు తిరిగి క్లియర్ చేశామని, పటిష్టమైన ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇక ఈ పంటకాలం - మిగతా 2వ పేజీలో



## 'మేడిగడ్డ' కుంగుబాటులో 21 మంది ఇంజినీర్ల పాత్ర!

- విచారణ కమిషన్‌కు విజిలెన్స్ మధ్యంతర నివేదిక
- అన్నారం, సుందిళ్లపైనా రిపోర్టుకు జస్టిస్ ఘోష్‌కు ఆదేశం
- బుధవారం నుంచి ఇంజినీర్ల క్రాస్ ఎగ్జామినేషన్

**హైదరాబాద్:** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై దర్యాప్తు చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తన మధ్యంతర నివేదికను సోమవారం న్యాయ విచారణ కమిషన్‌కు అందజేసింది. అయితే, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపైనా నివేదికలు ఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్... తన నివేదికలో 21 మంది ఇంజినీర్లను బాధ్యులుగా పేర్కొన్నట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన సంఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఆ సమయంలో డీజీగా ఉన్న రాజీవ్‌రతన్ బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించడంతోపాటు రికార్డులన్నీ స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేశారు. మేడిగడ్డతో సంబంధమున్న ఇంజినీర్లందర్నీ విచారణకు పిలిపించి, వివరాలను సేకరించారు. నాణ్యత లేమి, డిజైన్‌లో లోపాలు, పని ముగియకుండానే పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వడం, పెరిగిన వ్యయం, నిర్వహణ లోపం, పని చేయని క్వాలిటీ కంట్రోల్ ఇలా... అనేక అంశాలపై దర్యాప్తు జరిపి బాధ్యులను గుర్తించారు. ఆయన మరణం అనంతరం విజిలెన్స్ దర్యాప్తు ముందుకు సాగలేదు. ప్రభుత్వానికి నివేదిక అందజేయలేదు. తమకు నివేదికను అందజేయాలని జస్టిస్ పీసీ ఘోష్... విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు. ఇటీవల విజిలెన్స్ డీజీగా అదనపు బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ మధ్యంతర నివేదికను రూపొందించి సోమవారం కమిషన్‌కు సమర్పించారు. ఇందులో 21 మంది ఇంజినీర్ల పాత్రను గుర్తించి, ఎవరి ప్రమేయం ఏంటన్నది వివరంగా పేర్కొన్నట్లు - మిగతా 2వ పేజీలో

## రూ.5 వేల కోట్లతో.. సమీకృత గురుకులాలు

- 30 ప్రాంతాల్లో 120 భవనాలు
- 8 నెలల్లోపు పూర్తి చేయాలి
- ప్రతి హాస్టల్ విద్యార్థికీ మంచం
- 29లోగా నివేదికలు ఇవ్వాలి
- గురుకులాలపై సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, ఆగస్టు 19:** రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయతలపెట్టిన సమీకృత గురుకులాలకు అవసరమైన భూములను సేకరించాలని, త్వరితగతిన డిజైన్లను పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సమాహారంగా ఈ సమీకృత గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సోమవారం సచివాలయంలో ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల సంస్థల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.5 వేల కోట్ల వ్యయంతో 30 చోట్ల 120 సమీకృత - మిగతా 2వ పేజీలో



## అవినీతి కేసులన్నీ అటకెక్కించారు

- కాంగ్రెస్‌లో మంచి ముహూర్తాన బీఆర్ఎస్ విలీనం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి
- రాష్ట్ర విద్యా కమిషన్‌లో నక్సల్ భావజాలం ఉన్న వ్యక్తులు

**భగత్‌నగర్ (కరీంనగర్)/మంచిర్యాల, ఆగస్టు 19:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. మంచి ముహూర్తం చూసుకొని కాంగ్రెసలో బీఆర్ఎస్ విలీనమవడమే తరువాయి అన్నారు. మాటా ముచ్చటతో సహా కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు కప్పం కూడా చెల్లించినట్లున్నారని చెప్పారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ సహా కేసీఆర్ కుటుంబంపై ఉన్న అవినీతి కేసులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2వ పేజీలో



## భారీ వర్షం.. ముంచెత్తింది

- నిజామాబాద్, హైదరాబాద్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షం
- నిలిచిపోయిన రాకపోకలు.. కొట్టుకుపోయిన వాహనాలు
- పిడుగుపాటుతో వేర్వేరు చోట్ల ఆరుగురి మృతి

హైదరాబాద్, నిజామాబాద్: రాష్ట్రంలో మిట్ట మధ్యాహ్నం వేళ అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. ముఖ్యంగా నిజామాబాద్, హైదరాబాద్, సిద్దిపేట జిల్లాల్లో సోమవారం మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు కుండపోతలా పడింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎక్కడి వరద అక్కడే నిలిచిపోయింది. హైదరాబాద్ నుంచి వస్తున్న ఓ ఆర్టీసీ బస్సు కంఠేశ్వర్ సమీపంలో ఆర్‌యూబీ కింద నిలిచిన భారీ వరద -2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 20 ఆగష్టు, 2024

# రుణమాఫీ కాలేదని అంటే రైతులను అరెస్టు చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని ఖండించారు. ఆగస్టు 15లోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతుల కోసం బీఆర్‌ఎస్ పార్టీ ఉద్యమ కార్యాచరణ చేపడుతుందని సోమవారం ఎక్స్‌వేదికగా హరీశ్ రావు హెచ్చరించారు.

### రుణమాఫీపై చర్చకు సిద్ధమా? హరీశ్‌రావుకు కోదండరెడ్డి సవాల్

**హైదరాబాద్, ఆగస్టు 19:** రైతు రుణమాఫీపై బహిరంగ చర్చకు సిద్ధమేనా? అని ఎమ్మెల్యే హరీశ్‌రావుకు కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి సవాల్ విసిరారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో వ్యవసాయేతర భూములకు రైతు బంధుకింద రూ.25,676 కోట్లు ఇచ్చారని, అందులో ఎక్కువ మొత్తం ఆ పార్టీ నేతలకే వెళ్లిందన్నారు. ఓఆర్‌ఆర్ కింద వెళ్లిన భూములకూ రైతు బంధు ఇచ్చారన్నారు. ధరణితో ఎన్నో రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.

# సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహమా?

(మొదటి పేజీ తరువాయి)

తామే అధికారంలోకి వస్తామని, అప్పుడు సచివాలయం ఎదుట ఏర్పాటుచేసిన రాజీవ్ విగ్రహాన్ని సగౌరవంగా మరోచోటకు మారుస్తామన్నారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాజీవ్ పేరును తొలగించి.. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ మహనీయుడి పేరును పెడతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నడూ జై తెలంగాణ అనరని, భారీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయరని, కనీసం అంబేద్కర్ జయంతి నాడు లైటింగ్ ఏర్పాటు చేయని కుసంస్కారి అని విమర్శించారు. కాగా, రాష్ట్రంలో ఆడబిడ్డలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్య సంఘటనలపై కాంగ్రెస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు స్పందించిన పాపాన పోలేదని, పలు సందర్భాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు బాధితులకు అండగా నిలిచిన తర్వాత అధికార పక్షం స్పందించిందన్నారు. ఇలాంటి అరాచకాలపై మహిళా మంత్రిగా ఎప్పుడో స్పందించాల్సిన సీతక్కకు ఇప్పుడు గుర్తొచ్చిందా.. అని ఆయన ప్రశ్నించారు. ప్రసంగ సమయంలో నోరు జారి తాను చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే క్షమాపణ చెప్పానని, ప్రపంచంలో ఏ సమస్యలూ లేనట్లు తన మాటలపై కాంగ్రెస్ నేతలు రచ్చచేయడం సరికాదని అన్నారు. కాగా, రాఖీ పండుగ నాడు సోదరి కవిత తమతో లేకపోవడం బాధాకరమని, ఇటువంటి సందర్భం ఒకటి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. 155రోజులుగా జైలులో కవిత అనుభవిస్తున్న వేదనకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నామన్నారు.

### శ్రీలంక మంత్రితో కేటీఆర్ భేటీ

శ్రీలంక వాణిజ్య, పర్యావరణశాఖ మంత్రి సతాశివన్ వియలేందిరన్‌తో కేటీఆర్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సోమవారం హైదరాబాద్ వచ్చిన ఆయనను కేటీఆర్‌తోపాటు బీఆర్‌ఎస్ నేతలు వద్దిరాజు రవిచంద్ర, జాజాల సురేందర్, దాసోజు శ్రవణ్ కలిశారు. 14ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో సాధించిన తెలంగాణలో తమ పదేళ్ల పాలనను ఓ యజ్ఞంలా సాగించామని, ఈ కారణంగానే అసాధారణ ఫలితాలు సాధించినట్లు కేటీఆర్ ఆయనకు వివరించారు.

# అవినీతి కేసులన్నీ అటకెక్కించారు

(మొదటి పేజీ తరువాయి)

అటకెక్కించిందని తెలిపారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తామన్న వారు ఇప్పుడు ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించారు. విలీనంపై కాంగ్రెసతో కేసీఆర్ చర్చలు పూర్తయినట్లు సమాచారం ఉందని సంజయ్ అన్నారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి, వాస్తవానికి పొంతనే లేదని చెప్పారు. రూ.40 వేల కోట్లు మాఫీ చేస్తామని చెప్పి రూ.17 వేల కోట్లు మాత్రమే చేసి సోనియానే మోసం చేశారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను వంచించారని ధ్వజమెత్తారు. ఇవన్నీ అడుగుతుంటే బీజేపీలో బీఆర్‌ఎస్ విలీన మంటూ డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. బీఆర్‌ఎసను విలీనం చేసుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదన్నారు. విలీన అవసరం కాంగ్రెసకే ఉందని చెప్పారు.

**పీఎంఏవై ఇళ్లపై ఇందిరమ్మ ఫొటో పెడితే నిధులివ్వం:** రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) కింద కేంద్రం ఇచ్చే నిధులతో నిర్మించే ఇళ్లపై ఇందిర, సోనియా బొమ్మలు పెడితే నిధులు ఇచ్చేది లేదని, కచ్చితంగా ప్రధాని మోదీ ఫొటో ఉండాల్సిందేనని సంజయ్ అన్నారు. సోమవారం గోదావరిఖనిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2.4 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే.. ఆ నిధులను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఎన్ని ఇళ్లయినా మంజూరు చేస్తామని, వాటిని రాజకీయాల కోసం వాడితే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.

**నక్సల్ భావజాలం వల్లే విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టింది:** విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించే నిలయాలుగా శిశుమందిరాలు విరాజిల్లుతున్నాయని బండి సంజయ్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని రాంపూర్ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో పాఠశాల నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో విద్యాకమిషన్‌లో నక్సల్ భావజాలం ఉన్న వ్యక్తులు ఉండడం వల్ల విద్యావ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉందని సంజయ్ అన్నారు. ఈ విషయంలో మేధావి వర్గం జాగృతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అలాంటి పరిస్థితులు ఉత్పన్నమైతే పిల్లలు తుపాకులు పట్టుకుని తిరుగుతారు తప్ప, చేతిలో జాతీయ జెండాలు పట్టుకోరని తెలిపారు.

# 'మేడిగడ్డ' కుంగుబాటులో 21 మంది ఇంజినీర్ల పాత్ర!

(మొదటి పేజీ తరువాయి)

తెలిసింది. ప్రాణహిత–చేవెళ్ల పునరాకృతి, కాళేశ్వరం ఎత్తిపోతల, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సమయంలో తీసుకొన్న నిర్ణయాలు, మీటింగ్ మినిట్స్‌ను సమగ్రంగా పొందుపరచినట్లు సమాచారం. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపైనా నివేదికను ఇవ్వాలని, తుది నివేదికను సమర్పించాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ ఘోష్ ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విజిలెన్స్ తుది నివేదిక కోసం నీటిపారుదల శాఖ కార్యదర్శికి, సీఎంవోకు కూడా జస్టిస్ పీసీ ఘోష్ లేఖ రాసినట్లు తెలిసింది.

### తొలుత విశ్రాంత ఈఎన్సీలతో...

మరోవైపు విచారణలో భాగంగా అఫిడవిట్లు సమర్పించిన సీడీవో, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్(ఓఅండ్ఎం) విభాగం ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, నీటిపారుదల, ఆర్థిక శాఖలకు చెందిన ఐఏఎస్ అధికారులు, గుత్తేదారుల క్రాస్ ఎగ్జామినేషన్‌ను బుధవారం నుంచి ప్రారంభించాలని కమిషన్ నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు మొదటి విడత క్రాస్ ఎగ్జామినేషన్‌ను పూర్తి చేయనున్నట్లు సమాచారం. మొదట విశ్రాంత ఈఎన్సీ మురళీధర్, ఓఅండ్ఎం ఈఎన్సీ నాగేందర్‌రావు, కాళేశ్వరం విశ్రాంత ఈఎన్సీ ఎన్.వెంకటేశ్వర్లు తదితరులను పిలిచినట్లు తెలిసింది. దీని తర్వాత అవసరాన్ని బట్టి గత ప్రభుత్వంలోని మరికొందరికి నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. సాంకేతిక అంశాలపై విచారణ పూర్తయిన అనంతరం ఆర్థికపరమైన అంశాలపై దృష్టి సారించే అవకాశముంది.











# భారీ వర్షం.. ముంచెత్తింది

(మొదటి పేజీ తరువాయి)

నీటిలో చిక్కుకుంది. పోలీసులు, స్థానికులు స్పందించి ప్రయాణికులను రక్షించారు. నగరంతోపాటు భీమ్‌గల్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండల్లాలోనూ అధిక వర్షపాతం నమోదైంది. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో జడివానతో వాహనాలు కొట్టుకుపోయాయి. యూసుఫ్ గూడ, శ్రీకృష్ణానగర్‌లో వరద పోటెత్తింది. రెండు గంటల వ్యవధిలో దాదాపు 5 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. అనేక దారుల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సిద్ది పేట, గద్వాల జిల్లాలోనూ అనేక మండలాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాటుకు గురై నలుగురు రైతులు సహా ఇద్దరు చిన్నారులు మృతిచెందారు.

**నేడు.. రేపు పసుపు రంగు హెచ్చరిక:** రాష్ట్రంలో మంగళ, బుధవారాల్లో పలు జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరిక జారీ చేసింది.

**కర్రలు చేతిలో.. ప్రాణాలు అరచేతిలో..:** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం హర్కాపూర్ పంచాయతీ పరిధి మామిడిగూడ(జి), మామిడిగూడ(బి) గ్రామాల ప్రజలకు ఏటా వర్షాకాలంలో తిప్పలు తప్పడం లేదు. సోమవారం రెండు గ్రామాల రైతులు పొలాలకు, ప్రజలు వార సంతకు వెళ్లారు. ఇంతలో కురిసిన భారీ వర్షానికి వడ్‌గాం వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కర్రలతో ఒకరికొకరు సాయంగా వాగు దాటారు. గతంలో ఈ సమస్యపై 'ఈనాడు'లో వచ్చిన వార్తలకు అధికారులు స్పందించి వాగుపై వంతెన నిర్మాణానికి రూ.3.50 కోట్లు, మామిడిగూడ(ఏ) నుంచి రెండు గ్రామాలకు రోడ్డు నిర్మాణానికి రూ.70 లక్షలు మంజూరు చేశారు.

### నలుగురు రైతులు.. ఇద్దరు చిన్నారుల మృతి

**గట్టు, తాండూరు గ్రామీణ, భీమిని, మంథని:** గద్వాల జిల్లా గట్టు మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన రైతు నల్లారెడ్డి(28) సోమవారం సాయంత్రం తన పత్తి చేనులో పనులు చేసుకుంటుండగా సమీపంలో పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఇదే జిల్లాలో అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామంలో వేముల రాజు(40), మల్దకల్ మండల కేంద్రంలో ఆదిలక్ష్మి(15) కూడా పొలంలో పిడుగుపాటుకు గురై మృత్యువాతపడ్డారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంకిరెడ్డిపల్లిలో గడిసింగాపురం విఠలప్ప రెండో కుమారుడు కార్తీక్(15) పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మంచిర్యాల జిల్లా భీమిని మండలం బిట్టూర్‌పల్లికి చెందిన రైతు జక్కుల భాస్కర్‌గౌడ్(57) ఆయన ఛాతీపై పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. అలాగే పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారంలో ఉడుత నారాయణ(58) పిడుగుపడటంతో మృత్యువాతపడ్డారు.

# రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నుంచే సన్న వడ్లకుకు రూ.500 బోనస్ అమలు చేస్తామని ఉత్తమ్ ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతి పక్షాలు దురుద్దేశపూరితంగా విమర్శలు చేస్తున్నాయని అన్నారు. రైతుల మేలు కోసం బీజేపీ ఒక్క నిర్ణయం కూడా తీసుకున్న దాఖలాల్లేవని, రుణమాఫీపై ఒక్కసారి కూడా మాట్లాడలేదని ఉత్తమ్ ధ్వజమెత్తారు. 2 లక్షల దాకా రుణమాఫీ విషయంలో ఆధార్‌కార్డు, పాస్‌పుస్తకం, రేషన్ కార్డు లేకున్నా మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**అప్పుడలా.. ఇప్పుడిలా..:** బీఆర్‌ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో రెండుసార్లు రుణమాఫీ ప్రకటించిందని, 2014లో నిర్ణయం తీసుకొని నాలుగేళ్లపాటు నాలుగు వాయిదాల్లో రుణమాఫీ నిధులు విడుదల చేశారని ఉత్తమ్ విమర్శించారు. 2014–15లో రూ. 4040 కోట్లు, 2015–16లో రూ.4040 కోట్లు, 2016–17లో రూ.4025 కోట్లు, 2017–18లో రూ.4038 కోట్లు విడుదల చేయగా.. ఆ నిధులన్నీ వడ్డీకే సరిపోయాయని తెలిపారు. అనంతరం 2018లో రుణమాఫీ ప్రకటి ంచారని, కానీ.. 2018–19, 2019–20లలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని, 2020–21లో 2,96,571 మందికి రూ.408.3 కోట్లు, 2021–22లో 3,88,908 మందికి రూ.1339.5 కోట్లు, 2023–24లో 10,68,779 మందికి మొదటి దశలో 6763 కోట్లు, రెండో దశలో 6,07,641 మందికి 4818 కోట్లు మాఫీ చేశారని వివరించారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే సచివాలయం ఎదురుగా పెడుతున్న రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించి, ఆ స్థానంలో అంజయ్య విగ్రహాన్ని పెడతామనే కేటీఆర్ వ్యాఖ్యలపై ఉత్తమ్ స్పందిస్తూ "మళ్లీ వస్తే కదా? అధికారం కోల్పోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు" అని మండిపడ్డారు.

# రూ.5 వేల కోట్లతో.. సమీకృత గురుకులాలు

(మొదటి పేజీ తరువాయి)

గురుకుల భవనాలను నిర్మించనున్నామని తెలిపారు. ఒకే సముదాయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు ఉంటాయని చెప్పారు. ఈ బడ్జెట్ లో విద్యా రంగానికి పెద్దపీట వేశామన్నారు. సమీకృత గురుకులాలకు గ్రామీణ ప్రాంతాల్లో 15–25 ఎకరాలు, పట్టణ ప్రాం తాల్లో 10–15 ఎకరాల భూములు అవసరమవుతాయని, ఆ మేరకు భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 8 నెలల్లో ఈ భవనాలను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా స్థలాలను సేకరించి, డిజైన్లను ఖరారు చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో 100 శాతం అడ్మిషన్లను పూర్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉండే ప్రతి విద్యార్థికీ మంచాన్ని కేటాయించాలని, ఎవరూ కింద పడుకోవడానికి వీల్లేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని 1029 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో మంచాలు, దుప్పట్లు ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎన్ని కావాలి? అన్న వివరాలను సమర్పించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్లకు అవసరమైన మరుగుదొడ్లు, స్నానాల గదులు, నీరు, విద్యుత్తు వంటి సదుపాయాలన్నింటినీ కల్పించాలని చెప్పారు. ఈ సదుపాయాల కల్పనపై ఈ నెల 29లోగా నివేదికలు ఇవ్వాలన్నారు. గురుకుల భవనాల అద్దె డబ్బును త్వరలోనే చెల్లిస్తామని తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్పుల రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విజ్ఞప్తికి భట్టి సానుకూలంగా స్పందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల్లోని ఓవర్సీస్ స్కాలర్‌షిప్పుల బకాయిల వివరాలను పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది బీసీ విద్యార్థులు 800 మందికి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు 500 మందికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్పులను అందజేస్తామని తెలిపారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలను ఇటీవల తాను సందర్శించిన అనంతరం అక్కడ చేపట్టిన చర్యల గురించి సంస్థ కార్యదర్శి రమణకుమార్‌ను అడిగారు. విద్యార్థులకు మంచాలు, దుప్పట్లు, ఇతర సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని భట్టి ఆదేశించారు.

# 65వ జాతీయ రహదారిని భద్రమైన మార్గంగా తీర్చిదిద్దుతాం: కోమటిరెడ్డి

**హైదరాబాద్:** విజయవాడ జాతీయ రహదారి (65)ని భద్రమైన మార్గంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం మరింత వేగవంతం కావాలని ఆయన అధికారులకు సూచించారు. సోమవారం సచివాలయంలో జాతీయ రహదారులపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎన్.హెచ్.65ని ఆరు వరసలుగా విస్తరించేందుకు డీపీఆర్ తయారీకి కన్సల్టెంట్లను నియమించేందుకు ఇప్పటికే టెండర్లు పిలిచామన్నారు. ఈ రహదారిపై రూ.422.12 కోట్లతో చేపట్టిన 17 బ్లాక్ స్పాట్ల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మన్నెగూడ జాతీయ రహదారి నిర్మాణ పనులు మొదలుపెట్టేందుకు తేదీని ఈ వారంలో ఖరారు చేస్తారని తెలిపారు. నాగ్‌పుర్–విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయినందున భూసేకరణను త్వరతగతిన పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి కావాల్సిన 1941.65 హెక్టార్ల భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయ్యిందన్నారు. మిగిలిపోయిన అతికొద్ది భూసేకరణ కూడా సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. రైతుల భూములకు మంచి ధరలను ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని భూసేకరణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# ఆస్కీ డైరెక్టర్ జనరల్‌గా డా.నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు చేపడుతున్న నిమ్మగడ్డ రమేశ్‌కుమార్



**ఖైరతాబాద్:** అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఆస్కీ) డైరెక్టర్ జనరల్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ సోమాజిగూడలోని బెల్లవిస్టా క్యాంపస్‌లో బాధ్యతలు చేపట్టారు. 1982వ బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన రమేష్‌కుమార్ ఏపీ కేడర్‌కు చెందినవారు. రాష్ట్ర విభజన సమయంలో ఆయన ఏపీ, తెలంగాణ గవర్నర్‌కు ముఖ్య కార్యదర్శిగా, తర్వాత ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తితిదే జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, హౌసింగ్ శాఖల ప్రధాన కార్యదర్శిగా, ఆర్థిక శాఖ కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం కొత్తగా ఏర్పడిన ఏపీ ఎన్నికల కమిషనర్‌గా కూడా కొనసాగారు. ఆస్కీ కోర్ట్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా కొనసాగిన రమేశ్‌కుమార్ తాజాగా అదే సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు తీసుకున్నారు.

# రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

21వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. సుదీర్ఘకాలంగా ఆయన పార్టీకి సేవలందిస్తున్నారు. 2001 నుంచి కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు(2006, 2018)గా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీచేసి భాజపా చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యత్వం కోసం స్థానిక నాయకులు కొందరు ప్రయత్నించినా... జాతీయ రాజకీయాల్లో సింఘ్వీ సేవలు కాంగ్రెస్‌కు కీలకమైనందున ఆయన్నే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు పార్టీ నేతలు వివరించారు.

# ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించాలి. అవసరమైన వసతులు, ఆహారంతోపాటు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వారిని తీర్చిదిద్దాలి.

**ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో క్రీడా పాఠశాల:** పాఠశాల విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను ఉపాధ్యాయులు గుర్తించాలి. వారికి వేటిపై మక్కువ ఉందో గమనించాలి. పిల్లలకు సరైన శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలి. వాటిల్లో విద్యా బోధనతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ వర్సిటీలో వసతి కల్పించి, మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలి.

**యంగ్ ఇండియాకు బ్రాండ్‌గా...:** ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించాలి. ఆయా పతకాల సాధనకు వారు శ్రమించిన తీరు, ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన విధానం, వారికిచ్చిన శిక్షణ, ప్రోత్సాహం తదితరాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలి. ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టాం. స్పోర్ట్స్ యూనివర్సిటీకి సైతం అదే పేరును ఖరారు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు యంగ్ ఇండియా పేరు పెడతాం. యంగ్ ఇండియాకు తెలంగాణ బ్రాండ్‌గా మారాలి. క్రీడా నైపుణ్యాల్లో తెలంగాణ ఒక శక్తిమంతమైన రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి" ఆదేశించారు.

# గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఇన్నోవేషన్ కాంక్లేవ్ లోగో ఆవిష్కరణ

## జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

కాచిగూడ:- ఆగస్టు 19బీ(వాయిస్ టూ డే) అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్నోవేషన్ సమిట్ లోగోను జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జినోసిస్ ఎండి డాక్టర్ వినయ్ కుమార్, చైర్మన్ నాగరాజు ఆదిరెడ్డి, ప్రముఖ ఐటీ నిపుణులు శ్రీనివాస్ గుప్త రవి, రమణ, డాక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ తెలంగాణకు భారీ ఎత్తున పెట్టుబడులను తీసుకుని రానుంది. ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయి.. రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సు విషయంలో పెను మార్పులు రాబోతున్నాయి. ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకి హబ్ గా హైదరాబాద్ నగరం మారాలని దుండ్ర కుమారస్వామి ఆకాంక్షించారు.




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను సెప్టెంబర్ 5- 6 తేదీలలో హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో షెడ్యూల్ చేశారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీ కోసం 200 ఎకరాల స్థలం కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజనీ సమర్థవంతంగా వినియోగించు కోవడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది కూడా.. ఈ గ్లోబల్ సమిట్ కు ప్రపంచ దేశాల నుండి ప్రముఖులు రానున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై అంతర్జాతీయ స్థాయి సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వకారణంగా ఉందని దుండ్ర కుమారాస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడి ఎదగాలన్న ఆకాంక్షను సీఎం రేవంత్ రెడ్డి బయట పెట్టారు.. ఆయన ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలనే సంకల్ప బలం ప్రశంసనీయం. త్వరలోనే గ్లోబల్ ఏఐ సమిట్ కోసం అధికారిక వెబ్ సైట్ ను ప్రారంభించనున్నారు.





రక్షాబంధన్ సందర్భంగా ప్రియతమ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి,అలాగే భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డికి అలాగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి బోనగిరి మున్సిపల్ మాజీ ఫోర్ లీడర్ పోతంశెట్టి మంజుల వారి ఇంటి దగ్గరికి వెళ్లి రాఖీ కట్టి వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)**



రక్షాబంధన్ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారసా నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. **- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)**

## శ్రీ భక్త మార్కండేయ శివాలయం గాయత్రి యజ్ఞం ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామాంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ శ్రీ భక్త మార్కండేయ శివాలయం లో గాయత్రి యజ్ఞం, యజ్ఞోపవీతధారణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలో పాల్గోన్నారు. అలాగె రాఖీ పండుగా సందర్భముగా మహిళ సోదరీమణులు ఎమ్మేల్యే కి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు ,సురం శంకర్ ,ప్రశాంత్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,మనీష్,ఆలే రమేష్ ,పద్మశాలి సంగమ్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## హెచ్ పి పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌కు బదులు నీళ్లు

**తార్నాక హెచ్.పీ బంకులో ఘటన**

**వాహనదారుల ఆందోళన.. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిన బంకు సిబ్బంది**



సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాక చౌరస్తాలోని హెచ్ పి పెట్రోల్ బంక్ లో ఓ వాహన దారుడు కారులో పెట్రోల్ పోయించుకుంటే పెట్రోల్ తో పాటు నీళ్లు వచ్చాయి. ఇలా ఒకటే కాదు ఈ బంక్ లో పెట్రోల్ పోసుకున్న పలు వాహనాలు కొంత దూరం వెళ్లాక వాహనాల ఇంజిన్ ఆగిపోవడంతో షాక్ తిన్నారు. పెట్రోల్ పోయించుకుని ఓ కిలో మీటరు దూరం వెళ్లగానే వాహనాల సడన్ గా ఇంజిన్ నిలిచిపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. వాహనాలు పాడైపోవడంతో పాటు ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా ప్రాంతాల్లోని మెకానిక్ కు చూపించగా పెట్రోల్ లో నీరు కలిసాయిని నిర్ధారించారు. ఈ విధంగా దాదాపు 15 మంది వాహనదారులు ఆగ్రహంతో తార్నాక హెచ్పి పెట్రోల్ బంక్ వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. బంక్ నిర్వాహకులను నిలదీసారు. దీంతో దిగి వచ్చిన బంక్ మెనేజర్ మాట్లాడుతూ పెట్రోల్లో వాటర్ కలిసినట్లు తాము గుర్తించామని, వాటర్ కలిసిన పెట్రోల్ పోయించుకున్న వాహనాలన్నింటికి రిపేరు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

**మొదటి నుండి వివాదమే**

తార్నాక చౌరస్తాలో ఉన్న హెచ్పి పెట్రోల్ బంక్ ఏర్పాటు నాటి నుంచి వివాదమే నెలకొంది. స్థలం విషయంలో, బంక్ నిర్మాణంలో ఫుట్ పాత్ రోడ్డును ఆక్రమించడం, ప్రక్కనే ఉన్న స్థలంలో అనుమతి లేకుండా వ్యాపార సముదాయం ఏర్పాటు ఇలా అన్ని వివాదాస్పద సమస్యలు నెలకొన్నాయి. కాగా స్థలం, బంక్ యజమానులు కోర్టులను ఆశ్రయించి స్టే తీసుకుని కొనసాగిస్తున్నారు. ఈ బంకులో గతంలో పలుమార్లు ఇలాగే పెట్రోల్ లో నీరు రావడం, కల్తీ పెట్రోల్, మీటర్ ట్యాంపరింగ్ చేసి తక్కువ పెట్రోలు ఇలా పలు వివాదాలు నెలకొన్నాయి. వెంటనే తూనికలు కొలతల అధికారులు స్పందించి కల్తీ పెట్రోల్, మోసాలకు పాల్పడుతున్న హెచ్పి పెట్రోల్ బంక్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.




## ఎంపి, ఎమ్మెల్యే లకు వినతి పత్రం సమర్పించిన దక్షిణ మధ్య రైల్వే ఇంజినీర్స్ అసోసియేషన్ నాయకులు

సికింద్రాబాద్ ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): రైల్వే ఇంజినీర్లు వారి సమస్యలను పట్ల సోమవారం రోజు సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని దక్షిణ మధ్య రైల్వే ఇంజినీర్స్ అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా రైల్వే ఇంజినీర్ల సమస్యలను వారికి వివరించారు. ఇంజినీర్ల గ్రూప్ 'బి' గెజిటెడ్ సాధనతో పాటు రైల్వేలో సెక్షన్ ఇంజినీర్ గా ఉద్యోగం పొందిన వారు అదే క్యాడర్లో ఉద్యోగ విరమణ పొందడం వంటి పలు అంశాలపై ఎంపి కడియం కావ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ ఈ విషయం రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైల్వే ఇంజినీర్ల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు తెలిపారు, వినతిపత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు దీకొండ పద్మనాభం. లోకేశ్వర్, శ్రీనివాసులు, ఐలయ్య తదితరులు ఉన్నారు.



## అంబర్పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వీరన్నగుట్ల శివాలయం ఆవరణలో యజ్ఞోపవీతం వేడుకలు

అంబర్‌పేట, ఆగస్టు 19బీ( వాయిస్ టూ డే) గోల్నాక వీరన్నగుట్ట మహాశివాలయం వద్ద అంబర్పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమిని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ పూజను జరిపి అందరు జంధ్యాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, అధ్యక్షుడు వర్కాల కృష్ణ, సంఘం ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్, ఉపాధ్యక్షులు కుందెన సత్యనారాయణ, గంగిశెట్టి సత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ తీగల నరేందర్, ప్రతినిధులు పి.మధుసూధన్, గంగిశెట్టి మల్లేష్, డివిజన్ అధ్యక్షులు పి.దామోదర్, కడిగె శ్రీనివాస్, నక్క రమేష్, ఇడెం యాదగిరి, కమల్రాజు, బింగి మల్లేశం, కోట వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాఖీ కట్టిన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాఖీ పండుగను పురస్కరించుకుని పంచాయితీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సితక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం రోజు అసెంబ్లీ లో రాఖీ పండుగ వేడుకలలో భాగంగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సితక్క రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా రాఖీ కట్టిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగ్వీకి అభినందనలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ నుండి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింగ్విని ఎంపిక చేసిన సందర్భంగా ఆగష్టు18వ తేదీ ఆదివారం సాయంకాలం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ శాసన సభ పక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొనడం జరిగింది. సింగ్వీ అభ్యర్థిత్వాన్ని ఆమోదించిన కాంగ్రెస్ అధిష్టానానికి,తోటి శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ సింగ్వీకి సీఎం రేవంత్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుష్పా గుచ్ఛం అంధించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో,విభజన సమస్యల పరిష్కారంలో,ఇటు రాజ్యసభలోను, అటు న్యాయస్థానాలలోను సింగ్వీ తన సేవలు అందిస్తారన్న విశ్వాసం నాకు ఉన్నదని బీర్ల ఐలయ్య అన్నారు.

## మల్కాజిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు రాఖీ కట్టిన తోబుట్టువులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాఖీ పౌర్ణమి సందర్భంగా నేడు మల్కాజిరి ఎంపీ ఈటల రాజేందర్కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి నిదర్శనమైన రాఖీ పౌర్ణమి పర్వదినాన అక్కా చెల్లెల్ల అనురాగాలు, ప్రేమలు, ఆప్యాయతలతో నూతన శోభ సంతరించుకుంటుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి ఆశీస్సులతో సకల శుభాలు కలుగుతాయన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాఖీ కట్టిన అక్కాచెల్లెళ్లు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం రోజు ఆలేరు నియోజకవర్గం లోని యాదగిరిగుట్ట,ఆలేరు పట్టణంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. యాదగిరిగుట్టలోని తన స్వగృహంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు కుతూర్లు,యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ నాయకురాలు,రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఆలేరు పట్టణంలోని సంతోషి మాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలేరు పట్టణానికి చెందిన అక్క చెల్లెల్లు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మహిళలందరికీ, సోదర సోదరీమణులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 20 ఆగస్టు 2024



## అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ ప్రత్యేకగా నిలుస్తుంది

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లిబీ ఆగష్టు 19(వాయిస్ టుడే) మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహెూదరభావాన్ని బలోపేతంచేసే రక్షా బంధన్ (రాఖీ పండుగ) సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ అన్న చెల్లెలకు, అక్క తమ్ముళ్లకు, ప్రజలకు, ఆత్మీయ సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు. ఈ అనుబంధాన్ని ఆప్యాయత ను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవలన్నారు. అక్కతమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. అన్నాతమ్ముండ్లు తమ అక్కా చెల్లెండ్లకు ఎల్ల వేళలా అండగా నిలబడుతారనే భరోసా భావన రాఖీ పండుగలో ఇమిడి ఉన్నదని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో ప్రత్యేకగా నిలుస్తుందని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో రమణి, లక్ష్మీ, రాధాబాయి, పద్మ , శ్రీ జ్యోతి, షేక్ బీబీ , శోభ,లక్ష్మీ దేవి, లలితమ్మ, సుమలత ,పద్మ, మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ అక్కాచెల్లెల్లందరికు రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరీ సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, ఆగష్టు 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మహిళలందరికీ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మానవ సంబంధాల్లోని పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతంచేసే రక్షా బంధన్ (రాఖీ పండుగ) అని అన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. అక్కతమ్ముళ్ల , అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని, సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటిశ్వరులను చేసే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని అన్నారు. అదేవిధంగా పండుగను చక్కటి వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్యన ఆనందంగా సంతోషకరంగా జరుపుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళలు రాఖీలు కట్టి ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు



కూకట్ పల్లి, ఆగష్టు 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన మహిళలు పెద్ద ఎత్తున సోమవారం పాల్గొని ఆయనకు రాఖీ కట్టారు. ముందుగా మాధవరం కృష్ణారావు సోదరిమణి రమాదేవికి రాఖీ కట్టి సోదరుడిని ఆశీర్వదించారు. అనంతరం రాఖీ పౌర్ణమి వేడుకలు క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా వచ్చిన సోదరీమణులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చీరలు కానుక అందించారు. సోదర సోదరీమణుల ఆప్యాయతను తెలియచెప్పే పండుగ రాఖీపూర్ణిమని ఈ సందర్భంగా ప్రతి ఆడపడుచు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## బండి రమేష్‌కు రాఖీలు కట్టి మహిళలు కాంగ్రెస్ శుభాకాంక్షలు

కూకట్ పల్లి : ఆగష్టు 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కు బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో రాఖీ కట్టి, స్వీట్స్ పంచి పెట్టిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# తమపై తప్పుడు ఫిర్యాదు చేసి అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 19: మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో తమపై తప్పుడు ఫిర్యాదు చేసి తమ పరువు కు భంగం కలిగించిన యం.కే.తన్వీర్ అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఖిలా వరంగల్ ఈద్గా కమిటీ అధ్యక్షులు ఎంఏ జబ్బార్ అన్నారు.

ఈ మేరకు ఆయన ఖిలా వరంగల్ ఈద్గా మసీదులో సోమవారం నాడు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ తాము సిసి కెమెరాలు ధ్వంసం చేయలేదని అన్నారు.

అలాగే మసీదుకు సంబంధించిన గేటు తాళాలు తమపై ఫిర్యాదు చేసిన వాళ్ళ దగ్గరే ఉంటాయని గుర్తు చేశారు.అదేవిధంగా మసీద్ సంబందించిన డబ్బులు కూడా తాము తీసుకున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని,దానిని ఖండిస్తున్నామని,తాము రంజాన్ మొదలైనటువంటి పండుగలకు మసీద్ అవసరాలకు గాను డబ్బులను కమిటీ ఆధ్వర్యంలోనే తీసి ఖర్చు చేశామని దానికి సంబంధించిన లెక్కలు కూడా తమ వద్ద ఉన్నాయని జబ్బార్ వివరించారు.

పోలీసులు వాస్తవాలను పరిశీలించి విచారించాలని కోరారు.ఈ మేరకు తాము కూడా యం కే.తన్వీర్ అతని అనుచరులపై సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు జబ్బర్ పేర్కొన్నారు.తాము ఇరవై సంవత్సరాలనుండి నిరంతరం ఈద్గా మసీదు అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని వివరించారు. తాము ఏ విచారణకైనా ఎక్కడికైనా సిద్ధమేనని తమపై ఫిర్యాదు చేసిన వాళ్ళు సిద్ధమేనా అని ప్రశ్నించారు .ఈ సమావేశంలో సయ్యద్ ఇర్ఫాత్ అలీ,సయ్యద్ ఇబ్రహీం, మాశుకలి,హసం అలీ బేగ్, మాషప్ జానీ భాయ్, జాకీర్ అష్రాఫ్, మద్దుమ్,మూవీస్ అంజాద్,షర్ఫుద్దీన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెషనల్ లుక్స్‌తో అందరికీ అందుబాటు ధరలతో ప్రత్యేకంగా కెప్టెన్ కట్స్ సెలూన్ ప్రారంభం

ఖైరతాబాద్ ఆగష్టు 19 (వాయిస్ టుడే) అమీర్ పేట్ కేంద్రంగా కెప్టెన్ కట్ సెలూన్ గ్రూప్ తమ సేవలను విస్తరించడానికి అమీర్పేట్లోనే అతిపెద్ద తమ బ్రాంచ్ ను ప్రారంభించింది. కెప్టెన్ కట్స్ సెలూన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఆర్.కె, అమీర్పేట్ బ్రాంచ్ నిర్వాహకుడు శ్రీకాంత్ ప్రత్యేక అతిధి హైపర్ ఆదితో కలిసి బ్రాంచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా హైపర్ ఆది మాట్లాడుతూ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఆర్.కే తమకు అత్యంత ఆప్తుడు అని ఇప్పటికే సికింద్రాబాద్ బ్రాంచ్ ను విజయవంతంగా నిర్వహిస్తుండగా మరొక అతిపెద్ద బ్రాంచ్ అయిన అమీర్పేట్ బ్రాంచ్ ను ఈరోజు ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉంది అని అలాగే ఇతర ప్రాంతాలలో కెప్టెన్ కట్స్ బ్రాంచ్ లను ప్రారంభించాలనుకునే ఔత్సాహికులు కెప్టెన్ కట్స్ అమీర్పేట్ బ్రాంచ్లో వివరాల కోసం సంప్రదించవచ్చు అని, నిరుద్యోగ యువత కొరకు ఇది చక్కనైన అవకాశం అని దీన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఎండి ఎస్.ఆర్.కే మాట్లాడుతూ తమ కెప్టెన్ కట్స్ బ్రాంచులు ప్రొఫెషనల్ రీతిలో నిర్వహించబడతాయని అందరికీ అందుబాటులో తమ సేవల యొక్క ధరలు ఉంటాయి అని తమ కెప్టెన్ కట్స్ సెలూన్ ను సందర్శించడం ద్వారా బయటి సెలూన్లకు తమ సెలూన్ కు ఉన్న ప్రత్యేకత వినియోగదారులకు తెలుస్తుంది అని తెలిపారు.

## బోరబండ ఇన్స్పెక్టర్ శేఖర్‌కి రాఖీ కట్టిన ఓం శాంతి సంఘం సభ్యులు



జూబ్లీహిల్స్ ఆగస్ట్ 19( వాయిస్ టుడే) బోరబండ పోలీస్ స్టేషన్‌లోని రాఖీ పౌర్ణమి సందర్భంగా ఓం శాంతి మెడిటేషన్ సెంటర్ మోతీ నగర్ నుండి మహిళలు ప్రజా పితా బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం తరపున భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు బోరబండ పోలీస్ స్టేషన్ కి విచ్చేసి బోరబండ ఇన్స్పెక్టర్ ఎస్ వి శేఖర్ కు రాఖి కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో... మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 19 రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ ల మంత్రి కొండ సురేఖ జన్మదినం సందర్భంగా సోమవారం నాడు నిరుపేదలకు 100 మందికి అన్నదాన కార్యక్రమం చేశామని వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో- సోమలక్ష్మి తెలిపారు.అదే విధంగా మదర్ థెరీస్సా , ఓసిటి కాశిబుగ్గ, వరంగల్ జిల్లా లో గల అనాధాశ్రమంలో పండ్లు,స్వీట్లు పంచి కేక్ కట్ చేసి అనాధలకు పంచామని ఆమె తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆపదలో మేమున్నామని ముందుకు వచ్చి ఆదుకునే ఎంతటి సహాయాన్ని అయినా అందించే కుటుంబం మంత్రి కొండా సురేఖ కుటుంబమని, మంత్రి సురేఖ వంద సంవత్సరములు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమలను మహతి ఫౌండేషన్ వారి సారథ్యంలో నిర్వహించామని సోమలక్ష్మి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో 24 డివిజన్ లలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు అందరూ మంత్రి సురేఖమ్మ మీద ఉన్న అభిమానంతో ఈ వేడుకల లో పాల్గొన్నారని ఆమె తెలిపారు.



## మంత్రి సురేఖ జన్మదినం సందర్బంగా అన్నదాన కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే) ఆగష్టు 19 అండర్ రైల్వే గేట్ శివనగర్ రైల్వే స్టేషన్ వద్ద సోమవారం నాడు మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా నగర కాంగ్రెస్ నాయకులు శ్రీరాం రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ మరియు వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ మిల్స్ కాలని సిఐ మల్లయ్య, పాల్గొన్నారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు శ్రీరాం రాజేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మంత్రి కొండ సురేఖ నిండు నూరేళ్లు జీవించాలని ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజల హృదయం లో సుస్థిర స్థానం పొందాలని దేవుణ్ణి కోరుకుంటూ, జిల్లా అభివృద్ధి కీ కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు రేణికుంట్ల శివ, బత్తుల నవీన్ కుమార్,బుక్కరాజు మాధవి,దేవర్ల జంప,డివిజన్ కాంగ్రెస్ నాయకులు మరియు కొండా దంపతుల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగ సాగిన శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి 20వ అధ్యాయన బ్రహ్మోత్సవాలు

### అంగరంగ వైభవంగా నరసింహుడి తిరు కళ్యాణోత్సవం

### ముగింపు రోజు వైభవంగా జరిగిన ప్రత్యేక పూజ, శకతోత్సవం కార్యక్రమాలు

కరీంనగర్ ఆగస్టు 19(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ (ఎల్ఎండి కాలనీ) లోని స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాలలక్ష్మీనరసింహస్వామి వారి 20వ అధ్యాయన బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ కొనసాగాయి. ఈనెల 13వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 19 తేదీ సోమవారం వరకు ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 20వ అధ్యాయన బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవ వేడుకల్లో , కళ్యాణ మహోత్సవంలో మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, దేవాలయ బాధ్యులు తగిన ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల ముగింపు సోమవారం రోజున శకటోత్సం కార్యక్రమాన్ని చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఏన్నం నీలిమ మహేందర్ రెడ్డి లు సహాయ సహకారాలు అందించారు. బ్రహ్మోత్సవ



కార్యక్రమాల్లో దేవాలయ బాధ్యులు ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి,గుంటుక కనకయ్య,అడిసెర్ల తిరుపతి, మడుపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి మల్లారెడ్డి,గూడ కమలాకర్, ఎర్రం సాగర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకారణంగా కూకట్పల్లి న్యాయవాదిపై దౌర్జన్యం చేసిన ఇన్స్పెక్టర్ జమాల్‌పై కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించాలి

## న్యాయవాది సంతోష్ పై బోరబండ పోలీసుల వైఖరికి నిరసనగా కరీంనగర్ జిల్లా కోర్టు నాయవాదుల విధుల బహిష్కరణ

## న్యాయవాదుల పై పోలీసులు చేస్తున్న దాడుల పై సి.ఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్



కరీంనగర్ ఆగస్టు 19(వాయిస్ టుడే)కూకట్పల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న పి. సంతోష్ అనే న్యాయవాది పై బోరబండ ఇన్స్పెక్టర్ జమాల్, అతని పోలీస్ సిబ్బంది న్యాయవాది ఇంటిలోకి దౌర్జన్యంగా చొరబడి బనియన్, లుంగీ మీదనే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అడ్వకేట్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు సోమవారం రోజున విధులు బహిష్కరించి కోర్టు ఎదుట ప్లేకార్డ్స్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఇంటిలో కిరాయికి ఉంటూ కూకట్పల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న పి.సంతోష్ అనే న్యాయవాది తను ఇంటిలో ఉండంగా బోరబండ పోలీస్ ఇన్స్పెక్టర్ జమాల్ అనే పోలీస్ అధికారి, అతని సిబ్బందితో తలుపులు తోసుకుంటూ ఇంటిలోకి ఆకారణంగా నిజనిజాలు తెలుసుకోకుండా దౌర్జన్యంగా ప్రవర్తిస్తూ, దుషిస్తూ ఆ న్యాయవాది ఎంత చెప్పిన వినకుండా బనియన్, లుంగి పైనే అరెస్ట్ చేసి దౌర్జన్యంగా పోలీస్ స్టేషన్ కు తరలించి స్టేషన్ లో అతని పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దాడి చేయడం బోరబండ పోలీసులు గుండాల వలే వ్యవహరించినారని, ఈ దౌర్జన్యానికి పాల్పడ్డ ఇన్స్పెక్టర్ జమాల్ ను, పోలీస్ సిబ్బంది పై తక్షణమే కేసులు నమోదు చేసి వారిని విధుల నుండి తొలగించాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి తెలంగాణ డి.జి.పి ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు ముందు కూడా సిద్దిపేట, సిరిసిల్ల, జనగామ కోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదుల పై అక్కడి పోలీసుల ప్రవర్తనకు నిరసనగా న్యాయవాదులు ధర్నాలు, నిరసనలు, కోర్టు విధుల బహిష్కరణలతో కూడిన సంఘటనలు మరువక ముందే మళ్లీ ఈ కూకట్పల్లి పోలీసులు సంతోష్ అనే న్యాయవాది పై దౌర్జన్యం చేయడం పోలీసుల వ్యవహార శైలి, వారి అత్యుత్సాహానికి నిదర్శనమని ఇలాంటి కొంతమంది పోలీసుల వైఖరి వల్లే మొత్తం వ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా ఉందని, ఈ మొత్తం సంఘటనల పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని, ఎందుకంటే న్యాయశాఖ, హోంశాఖ మంత్రిత్వ శాఖలు రెండు ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయని ఈ సందర్బంగా బేతి మహేందర్ రెడ్డి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. న్యాయవాదుల పై వరుస దాడులకు పాల్పడ్డ పోలీసుల ప్రవర్తనను పరిగణలోకి తీసుకొని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్ లో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి, డి.జి.పి లే తీసుకోవాలని, లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులను స్థంబింపచేసి విధులు బహిష్కరించి అన్ని కోర్టుల ముందు టెంట్ లు వేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పోలీసుల ఆగడాలకు వ్యతిరేకంగా దీక్షలు, ధర్నాలు చేస్తామని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, కొండ్ర లక్ష్మణ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కటకం శ్రవణ్ కుమార్, దాసరి రామ్ రెడ్డి, గుడిపాటి సత్యం రెడ్డి, కట్ట రమేష్, వీరసుందర్ మల్యాల ప్రతాప్, దామోదర్ రెడ్డి, బలరాం, సర్దార్ గురుబీర్ సింగ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగస్టు 19 ప్రజావాణిలో స్వీకరించిన ఆర్జీలను శీఘ్రగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతులను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద డిఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కృష్ణ వేణి లతో కలిసి స్వీకరించారు.

రాఖీ పౌర్ణమి సందర్భంగా నేటి ప్రజావాణి లో 19 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సిఫారసు చేస్తూ మానవతా దృక్పథంతో త్వరితంగా పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో దరఖాస్తు దారుడికి అర్థమయ్యే విధంగా వివరించి అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియచేయాలని కలెక్టర్ అన్నారు. ప్రజావాణిలో దరఖాస్తులు మొత్తం 19 రాగా అందులో 7 వినతులు రెవెన్యూ సమస్యలకు, మిగిలిన వివిధ శాఖల కు సంబంధించిన వినతులు వచ్చాయి.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రజావాణి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో సంబంధిత శాఖల జిల్లా అధికారులకు పంపించడం జరుగుతున్నదని, వాటిని పెండింగులో ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి జన్మదిన వేడుక

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగస్టు 19 రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకొన్నారు. సోమవారం అటు రాఖీ పండు గా ఇటు మంత్రి జన్మదినం ఒకే రోజు కావడం తో వరంగల్ బార్ అసోసియేషన్ హాల్ లో న్యాయవాదులు సందడి చేస్తూ కేక్ కట్ చేసి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ రాష్ట్ర ప్రతినిధులు ముద్దసిర్ అహ్మద్, వేముల రమేష్ పిల్లి కార్తీక్, జిల్లా కన్వీనర్ కోకొండ రమేష్, తో పాటు బార్ కౌన్సిల్ మెంబెర్ బైరపాక జయాకర్, ఎలకుర్తి ఆనంద్ మోహన్, గునిగంటి శ్రీనివాస్, గంప వెంకట రమణ, గన్ను హరి, ఇజ్జగిరి సురేష్, సినీయర్ న్యాయవాదులు జయశంకర్, సూరం నర్సింహా స్వామి, దయన్ శ్రీనివాస్, రాయభారపు బిక్షపతి, విజయభాస్కర్ రెడ్డి, ముకందరావు , సిద్ధం యుగేందర్, శ్రీనాద్, మహేందర్, విక్రమ్, అమృత రావు, డేవిడ్ రాజు కుమార్, పోలుమారి చిరంజీవి, మంద సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## నంది అవార్డు గ్రహీత దుస వీరేశంను సన్మానించిన బండి సంజయ్

కరీంనగర్ ఆగస్టు 19(వాయిస్ టుడే)జాతీయ పురస్కార నంది అవార్డు గ్రహీత ఫిజికల్ డైరెక్టర్ దుస వీరేశం ను సోమవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించి సన్మానించారు.మాజీ ప్రధాని పి వి నరసింహారావు జయంతి ఉత్సవాల సందర్భంగా 2024 సంవత్సరానికి తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణించిన ఐదు రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేశారు. ఇందులో తెలంగాణ రాష్టం నుండి క్రీడా రంగంలో ఫిజికల్ డైరెక్టర్ దుస వీరేశంను జాతీయ పురస్కారం నంది అవార్డ్ కోసం ఎంపికయ్యారు . దూస వీరేశం కరీంనగర్ పట్టణం 58వ డివిజన్ కు చెందిన నివాసి కావడంతో స్థానిక డివిజన్ బిజెపి నేత రాపర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అవార్డు పొందిన దూస వీరేశమును అభినందించి సన్మానించారు.




## లయన్స్ క్లబ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

కరీంనగర్ ఆగస్టు 19(వాయిస్ టుడే)లయన్స్ క్లబ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బొమ్మకల్ గ్రామంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్ క్లబ్ సెక్రటరీ బట్టు రాజేందర్, కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ చింతల కిషన్ పటేల్, లయన్ మాసినేని చక్రధర్, లయన్ బోడ ప్రసాద్, లయన్ ఆసిరి సుమన్ పాల్గొన్నారు.

## కొత్తపేట లో జంధ్యాల పూర్ణిమ వేడుకలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 19: మండలం లోని కొత్తపేటలో జంద్యాల పూర్ణిమా పురస్కరించుకొని సోమవారం పద్మశాలిసమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతా రామ ఆంజనేయ దేవాలయం లో పద్మశాలి కులస్తులు పూజలు ఘనంగా నిర్వహించారు సామూహికంగా పద్మశాలి కులస్తులు జంధ్యాలు ధరించారు. అనంతరం దేవాలయ ఆవరణలో అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏ ఏం సి డైరెక్టర్ చింధం వేణు, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి శ్రీహరీ తో పాటూ సహచర కార్యవర్గ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ గుందేకార్ల రమేశ్, ఆలయ కమిటి కార్య వర్గ సభ్యులు పద్మశాలి కులభాందవులు పాల్గొన్నారు...

## పలు ఆలయాల్లో పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 19 : బోయినపల్లి మండలం తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందాం రమేష్ సోమవారం తన పుట్టినరోజును పురస్కరించుకుని గ్రామంలోని హనుమాన్, శ్రీ వేంకటేశ్వర స్వామి ,సాయిబాబా ఆలయాలు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంట ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆడ బిడ్డలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్



హుజూరాబాద్ ఆగస్టు 19 (వాయిస్ టుడే): అన్నా-చెల్లెళ్ళ అనుభంధానికి రక్షా బంధన్ ప్రతీకని, ఆడబిడ్డల సంక్షేమం కోసం ఆలోచించే ఓకే ఒక్క పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఉచిత బస్ సౌకర్యం ద్వారా అనేక మంది ఆడబిడ్డలకు చేయూత ఇచ్చామన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్. రక్షా బంధన్ సందర్భంగా సమాజంలో సోదర భావం మరింత పెంపొందాలని, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్. మహిళల రక్షణ పట్ల, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించామని, ఉచిత బస్ సౌకర్యం ద్వారా అనేకమంది స్త్రీలు లబ్ధి పొందారని రాబోయే రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట ఆగస్టు 19 (వాయిస్ టుడే): ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశ్వేశ్వర ఆలయం (బొమ్మల గుడి )శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ జమ్మికుంట మండల అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, గౌరవ అధ్యక్షులు శివన్న బి కే బిహారి ఫోటో స్టూడియో, ముఖ్య సలహాదారులు రచ్చ గణేష్ (హెచ్ఎంటీవీ రిపోర్టర్ ),సంగ అశోక్ వైస్ ప్రెసిడెంట్, ఆజాద్ వర్కింగ్ ప్రెసిడెంట్, సందీప్ కార్యదర్శి రవి,కొక్కుల దేవేందర్, శ్రీరాములు,ఉపేందర్,దేవరకొండ హరీష్,, సునీల్, రఫీ, రాజనర్సింహ, తదితరులు పాల్గొన్నారు.తదనంతరం పట్టణం లోని శివాలయం లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.





## బోయినపల్లిలో భారీ వర్షం

### పొంగిపొల్లిన కల్వర్టులు

### పంట పొలంలోకి చేరిన వరద నీరు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 19 : బోయినపల్లి మండలంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పంట పొలాల్లో నీరు నిలిచి వరి పంట మొత్తం నీట మునిగింది.బోయినపల్లి నుండి వేములవాడ వైపు వెళ్లే కల్వర్టు పొంగి పొర్లడం తో బోయనపల్లి వేములవాడ మధ్యలో రాకపోకలు నిలిచిపోయాయి బోయినపల్లి నుండి కోదురుపాక మధ్యలో ఉన్న కల్వర్టు ఉధృతంగా ప్రవహించింది. కాగా గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిన జనం భారీ వర్షం పడటంతో ఒక్క సారిగా వాతావరణం చల్లబడింది.

# రెండు రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ సైదిరెడ్డి

**గృహజ్యోతికి రాష్ట్రస్థాయి మొదటి అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సైదిరెడ్డిని అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కుటుంబ సమేతంగా అవార్డులతో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్న సైదిరెడ్డి**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ కాంపిటీషన్లో సూర్యాపేట జిల్లా నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ పి. సైదిరెడ్డి సోమవారం హైదరాబాదులోని గ్రీన్ పార్క్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు చేతులమీదుగా అందుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ కాంపిటీషన్లో సూర్యాపేట జిల్లా నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ నాలుగవ కేటగిరిలో గృహజ్యోతి పథకానికి సంబంధించిన చిత్రానికి మొదటి అవార్డు రాగా, మొదటి కేటగిరీలో మహాలక్ష్మి పథకంపై తీసిన చిత్రానికి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకానికి సంబంధించి జర్నలిస్టు సైదిరెడ్డి తీసిన చిత్రం ఉత్తమ చిత్రంగా మొదటి అవార్డు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. అలాగే మరో పథకం మహాలక్ష్మి పథకంకు ఫోటో జర్నలిస్టు పి. సైదిరెడ్డి ప్రోత్సాహక బహుమతి అందుకోవడం గర్వనీయమన్నారు. ఫోటో జర్నలిస్టు సైదిరెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఫోటో కాంపిటీషన్లో ప్రతి ఏటా అవార్డులు అందుకోవడం సైదిరెడ్డి వృత్తి నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఫోటో జర్నలిస్టులు కేవలం సమస్యలపైనే కాకుండా ప్రభుత్వ పథకాలపై కూడా ఇలా ప్రజల్లో అవగాహన కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి రెండు అవార్డులు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 30 ఏళ్ల ఫోటో జర్నలిస్టు జీవితంలో ప్రభుత్వపరంగా ఎన్నో అవార్డులు అందుకోవడమే కాకుండా ఫోటో జర్నలిస్ట్ సంఘాలు, ఇతర సంస్థలు నిర్వహించే పోటీల్లో కూడాఎన్నో అవార్డులు రావడం సంతోషం అన్నారు. ఈ అవార్డును కుటుంబ సభ్యులతో కలిసి తీసుకోవడంచాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రావడం పట్ల నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## అసెంబ్లీలో రాఖీ పండుగ సందడి..

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి రాఖీ కట్టిన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: రాఖీ పండుగను పురస్కరించుకుని పంచాయితీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సితక్కతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి రాఖీ కట్టారు. అసెంబ్లీలో రాఖీ పండుగ వేడుకలలో భాగంగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సితక్క రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



## బీర్ల ఐలయ్యకు రాఖీ కట్టిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: రాఖీ పండుగ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల అనిత ఐలన్న కి రాఖీ కట్టిన యాదగిరిగుట్ట మహిళ నాయకురాలు సీనియర్ కాంగ్రెస్ మహిళ నాయకురాలు శీలం కస్తూరి టౌన్ మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్, గుండు పారిజాత గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## విజృంభిస్తున్న విష జ్వరాలు అందుబాటులో లేని గవర్నమెంట్ డాక్టర్స్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 19) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ స్టాఫ్ నర్స్ లేక అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు .బ్లడ్ టెస్టింగ్ చేయవలసిన నర్సులు లేకపోవడంతో (ఎం ఎల్ టీ) చదువుకొని కొత్తగా ట్రైనింగ్ ఫీల్డ్ కోసం వచ్చిన నర్సులతో బ్లడ్ శాంపిల్ తీయడం చేస్తున్నారు వీరు వచ్చి వారం కూడా గడవకముందే ఎం ఎల్ టి చదువుకున్న విద్యార్థులతో బ్లడ్ శాంపుల్ తీయించడం విడ్డూరంగా ఉంది. ఒకపక్క జూనియర్ డాక్టర్స్ స్ట్రైక్ చేయడం తో ప్రజలు నాన ఇబ్బందులకు గురవుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతు గవర్నమెంట్ ఆసుపత్రికి వచ్చి బ్లడ్ శాంపిల్ ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు కూర్చోవడానికి సరైన సదుపాయాలు లేక క్యూలో గంటల తరబడి నిలబడటం వల్ల వారు నీరసానికి గురవుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వర్షాకాలంలో వస్తున్న విష జ్వరాల నుండి కాపాడాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆనందోత్సవాల మధ్య రాఖీ పండుగ....

### సోదరీమణులకు అన్న తమ్ముళ్ల ఆశీర్వాద వచనాలు



కోదాడ,ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) అన్నా తమ్ముళ్లు అక్క చెల్లెలు ఎంతో పవిత్రంగా జరుపుకునే రాఖి పండుగను సోమవారం వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో రాఖీ పండుగ సందర్భంగా సందడి వాతావరణం ఏర్పడింది. తమ సోదరులకు రాఖీ కట్టడానికి దూర ప్రాంతాల నుంచి అక్క చెల్లెలు చేరుకున్నారు. ప్రతి ఇంట్లో ఆడపిల్లలు తమ అన్నదమ్ములకు రాఖీ కట్టి ఆశీర్వాద వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అన్నదమ్ములు ఇచ్చే కానుకలను సోదరీమణులు ఆనందంతో స్వీకరించి రాఖీ పండుగను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఏ పండుగకు లేని ప్రత్యేకత రాఖీ పండుగకు ఉంటుంది. ప్రత్యేకమైన అనుబంధంతో ఈ పండుగను జరుపుకుంటారు. ప్రతి ప్రాంతంలో రాఖీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. అన్నదమ్ములు ఇచ్చే కానుకలను చూసుకొని సోదరీమణులు మురిసిపోతుంటారు. రాఖీ పండుగ అన్నదమ్ములు అక్క చెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయత, అనురాగం, మమకారం, బాధ్యతలను గుర్తుచేస్తుంది. అందుకే ఈ పండుగకు ఏ పండుగకు లేని ప్రత్యేకత కనిపిస్తుంది.

## రైతు రుణమాఫీ పై అన్ని మండలాల్లో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 19) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా 12-12-2018 నుండి ఆగస్టు 15 2024 వరకు రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారిలో రుణమాఫీ కానీ వారు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని 23 మండలాల్లో వ్యవసాయ అధికారులు (ఏవో)మంగళవారం (20-08-2024) నుండి 30-08-2024 వరకు రైతు రుణమాఫీ పై ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతు రుణమాఫీ కానీ రైతులందరూ తమ తమ మండలాల్లోని వ్యవసాయ అధికారులను (ఏవో) కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చెల్లిస్తుందని. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ సదావకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏదేని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేస్తామని తెలిపారు. జిల్లాలోని 23 మండలాల వ్యవసాయ అధికారుల పేర్లు ఫోన్ నెంబర్లు కింద పొందుపరచడం జరిగింది.



సూర్యాపేట బ్రహ్మ కుమారీస్ వారు రాఖి పండుగ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ అభివృద్ధికి 50 వేల 116 రూపాయల విరాళం అందజేసిన దాత



సూర్యాపేట: ఆగస్టు19 (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ని ఖాశీంపేట లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం అభివృద్ధికి సూర్యాపేట పట్టణానికి చెందిన క్షీరసాగర్ సరోజిని భర్త కేటి బాబురావు జ్ఞాపకార్థం 50 వేల 116 రూపాయల విరాళాన్ని సోమవారం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి విరాళాన్ని అందజేయడం హర్షణీయమని భగవంతుని ఆశీస్సులతో వారి కుటుంబానికి ఆయుర్ ఆరోగ్యాలు కల్గాలని ఆకాంక్షించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకొని అనఘాష్టమి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణనంద దత్తగురుస్వామి, జాదవ్ సురేష్, రేగట్టె లింగయ్య, ఐతరాజు లింగయ్య, నీరుడు వెంకటరత్నం రాజ్యం, రేగట్టె సత్యనారాయణ, నీల వెంకట్రావ్, మోర్తాల లింగమ్మ, ఐతరాజు పాపయ్య, సిరపంగి సహదేవుడు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుట్టలో కుండపోత రెండు గంటల పాటు వర్షం.. ఉరుములు మెరుపులతో మెరిసిపోయిన యాదాద్రి కొండ



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట లో భారీ వర్షం.ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కూరిసింది. ఎటూ చూసినా కారు మబ్బులతో కమ్ముకుంది గుట్ట. దీంతో వాహనదారులు,పదాచారులు తడిసి ముద్దయ్యారు. ప్రధాన రహదారి బస్టాండ్ నుంచి కొండ మీదకి వెళ్లే దారి జలమయంగా మారింది..రాఖీ పండుగ సందర్భంగా వచ్చిన భక్తులకు ట్రాఫిక్ జామ్ తో ఇబ్బందులు పడ్డారు.. సుమారు రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది.. దీంతో యాదగిరిగుట్ట పట్టణంలో పలు చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

# అధికారులు ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**కలెక్టరేట్ సిబ్బంది బయోమెట్రిక్‌లో హాజరు నమోదు చేసుకోవాలి...**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్...**



సూర్యాపేట, ఆగస్టు 19(వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ తేజుస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, క్లినికల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, బయోమెట్రిక్ అటెండన్స్ విదిగా సిబ్బంది అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి రోజు సిబ్బంది అందరూ బయోమెట్రిక్ నందు ఫేస్ రికగ్నేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలి అని, కార్యాలయంలో సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు పరిష్కరించాలని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజావాణి లో భూ సమస్యలు పై 5, DMHO -1, DAO -2, R&%-01,ఇతర శాఖలు 4 మొత్తం 13 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ పద్మారావు, శ్రీలత కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు జడ్పీ సీఈఓ అప్పారావు, స్త్రీ,శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రేడ్డి డిసిఓ పద్మ , సిపిఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి నుండి నేటి వరకు రక్షాబంధన్‌తో కొనసాగుతున్న అన్నా చెల్లెల అనుబంధం



వాయిస్ టుడే ఆగస్టు19( గుమ్మడిదల మండల ప్రతినిధి సంగారెడ్డి జిల్లా ) నాకు నీవు రక్ష, నేను నీకు రక్ష, మనమందరము దేశానికి రక్ష అంటూ, అన్నకు చెల్లి రాఖీ కట్టి తన అనుబంధాన్ని నెమరు వేసుకుంటుంది. రక్షాబంధన్ పండుగ వేళ చెల్లితో రాఖీ కట్టించుకున్న అన్నా చెల్లెల అనుబంధం వెళకట్టలేనిది ఈ పండుగ మధురస్మృతులు సంవత్సరం మొత్తం ఉంటాయనడంలో సందేహం లేదు. చెల్లి ఆత్మీయంగా కట్టిన రాఖిని అన్న పదిలంగా దాచుకుని దాని మధురస్మృతులను తలుచుకుంటూ కష్టాలను లెక్క చేయకుండా అన్ని రంగాల్లో విజయం సాధించుకుంటున్నారని, అనేక మంది విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మన పూర్వీకులు హైందవ సాంప్రదాయం తెలియజేసిన ప్రకారం రక్షాబంధన్ యొక్క గొప్పతనం గురించి తెలుసుకుందాం.

పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను , లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు.

శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనమే నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

రాఖీపౌర్ణమి చరిత్ర

ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది , శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ మహావిష్ణువు బలిచక్రవర్తి శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు ప్రాతఃకాలంలో ఉండిపోతాడు. శ్రీ మహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధం కట్టి , తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే ధరిస్తున్నాను అని రక్షాబంధన్ ప్రత్యేకతగా పేర్కొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే నివాసంలో రాఖీ పండగ వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 19 దేవరకద్ర:చిన్నచింతకుంట మండలంలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలు ఘనంగా పండగ వేడుకలు జరుపుకున్నారు. చిన్న చింతకోట మండలంలోఅనేక గ్రామాల్లో రాఖీ పౌర్ణమి అక్క తమ్ముళ్లు అన్న చెల్లెలు బంధువులు ఇతర గ్రామాల నుండి వచ్చి అన్న తమ్ముళ్లకు రాఖీ కట్టి సోదరీమణులు రాఖీ పండుగ జరుపుకున్నారు రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.సోదరీమణులు ఆయనకు రాఖీ కట్టారు ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు బంధు మిత్రుడు పాల్గొన్నారు.



## మీకు అండగా నేనుంటా.. మీ రక్షణే నాకు అత్యంత ప్రాధాన్యత

### భాద్యులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలి

### అభయ రాఖీ కట్టి, అండగా ఉండాలని కోరిన జూడాలు

### జూడాల నిరసనకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే నాయిని

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ప్రాణాలను రక్షించే వైద్యవృత్తిలో ఉండే వైద్యులకు ఇలాంటి ఘటనలు జరగటం చాలా బాధాకరమని, బాధ్యులకు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని.. రాష్ట్రంలో వైద్యరంగాల్లో మరింత పరిష్టమైన భద్రత కల్పిస్తామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో పీజీ డాక్టర్ మౌమిత దెబ్నాత్ అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ లు చేస్తున్న నిరసనకు ఎమ్మెల్యే నాయిని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి అభయ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే వైద్యులకు ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం అని అన్నారు. ప్రతి మహిళలో అమ్మను, అక్కను, చెల్లిని, స్నేహితురాలిని చూడాల్సిన కనీస భాద్యత ఉండేలా తల్లిదండ్రులు తమ పిల్లల్ని పెంచాలన్నారు. కఠిన తరమైన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా మార్పు జరుగుతుందని తెలిపారు. నా కూతురు డాక్టర్ గోదా కూడా వైద్య వృత్తిలో ఉంది.. ఈ ఘటన పట్ల తాను కూడా పోరాటం చేస్తుంది అని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ మరియు సిపి తో మాట్లాడడం జరిగిందని నాయిని చెప్పారు. నగరంలో ఉన్న ప్రతి దవఖానలో భవిష్యత్తులో కూడా ఏ విధమైన ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనుక్షణం సీసీ కెమెరాలు మరియు వీధి దీపాల పర్యవేక్షణ జరగాలని.. అవి లేని పక్షంలో వెంటనే మరమ్మత్తులు జరిపిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ఇప్పటికే అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశాలు నిర్వహించారని ఎమ్మెల్యే తెలిపారు.



## నిందితులను ఉరితీయాలి

వాయిస్ టుడే, హనుమకొండ: పశ్చిమబెంగాల్ లో పీజీ వైద్యవిద్యార్థి డాక్టర్ మౌమిత దెబ్నాత్ ఘటనకు సంబంధించిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వారిని ఉరితీసి ఆమె కుటుంబసభ్యులకు న్యాయంచేయాలని వరంగల్ మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం కాజీపేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు సిఐటియూ జిల్లా నాయకుడు టి.ఉప్పలయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు కొవత్తులు వెలిగించి డాక్టర్ మౌమిత దెబ్నాత్ ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనంపాటించారు. అనంతరం నిందితులకు శిక్షపడాలని నినాదాలుచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ లు నరేష్, రవి, సుధాకర్, వెంకన్న, కార్మికులు కాదాసి రామస్వామి, శంకరమ్మ, పద్మ, రమ పాల్గొన్నారు.

## బాలికల సదనం సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రభుత్వ బాలికల సదనాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలు కలెక్టర్ కు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలందరికీ నోటు పుస్తకాలు, బ్లాంకెట్స్, ఫ్రూట్స్ పంపిణీ చేసారు. అనంతరం సదనంలో విద్యార్థినీలకు అందిస్తున్న సేవలు, వసతి వివరాలు, ప్రస్తుతం ఆశ్రయం పొందుచున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలు నివేదిక రూపంలో అందిస్తే ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన నియామకం చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారికి, సూపరింటెండెంట్ కు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి, సూపరింటెండెంట్ ఎం.కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇంచార్జ్ అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, యూడిసి వి వెంకట్ రాం, సింధు రాణి, డివి ఆక్ట్ కౌన్సిలర్ పావని, ఎం.మౌనిక, ఎ.సతీష్ కుమార్, జి. సునీత, నగేష్, చైతన్య, సీత, శ్రీలత, గౌతమి, త్రివేణి పాల్గొన్నారు.

## మాజీ చీఫ్ విప్‌కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారిస్



వాయిస్ టుడే, హనుమకొండ: సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే అపురూపమైన పండుగ రాఖీ పౌర్ణమి అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం రాఖీ పండుగ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ కు బ్రహ్మకుమారిస్ సోదరీమణులు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్న-చెల్లెలు, అక్క-తమ్ముళ్ల అనుబంధానికి అద్దంపట్టే అపురూపమైన పండుగ రక్షాబంధన్ అని అన్నారు. సోదరి, సోదరుల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తూ ప్రతి సంవత్సరం, శ్రావణ పూర్ణిమ నాడు సంతోషంగా జరుపుకునే రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని తోబుట్టువుల బంధాన్ని పరిపుష్టం చేసే ఈ పండుగ గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపైన ఉందిని అన్నారు.

## మానసిక వికలాంగుల ఆశ్రమంపై దాడిని ఖండిస్తున్నా

### - నిర్వాహకురాలు సుజాత వెల్లడి

వాయిస్ టుడే, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ రెడ్డి కాలనీ లోని అతిథి మానసిక వికలాంగుల ఆశ్రమంపై శనివారం జరిగిన దాడిని తాను ఖండిస్తున్నానని అతిథి ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత తెలిపారు. సోమవారం ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుజాత మాట్లాడుతూ సాయం మనోహర్ అనే వ్యక్తి శనివారం 20 మందితో వచ్చి అతిథి వికలాంగుల ఆశ్రమంలో చేసిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు. గత 17 సంవత్సరాల క్రితం రెడ్డి కాలనీలో అతిథి మానసిక వికలాంగుల ఆశ్రమంను సాయం శంకరయ్య ఇల్లు స్థలాన్ని కిరాయికి తీసుకొని నడిపించిన తర్వాత సాయం శంకరయ్య తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం స్థలాన్ని అమ్మకానికి పెట్టడంతో తాను కొనుగోలు చేసినట్లు సుజాత తెలిపారు. అనంతరం రిజిస్ట్రేషన్ చేయాలని సాయం శంకరయ్యను వారు కోరగా తమ కుమారులు బయటి దేశాల్లో ఉన్నారని కాలం వెళ్లదీసి నమ్మించి మోసం చేశారని నిర్వాహకురాలు సుజాత ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం ఆయన కుమారులు తమను ప్రతినిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని.. కోర్టు కేసు పెండింగులో ఉండగా హడావుడిగా కోర్టు ఉద్యోగులను తీసుకొచ్చి నానా హంగామా సృష్టించారని సుజాత ఆవేదన వ్యక్తంచేశారు. ఇట్టి విషయమై కేయు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు అతిథి మానసిక వికలాంగుల ఆశ్రమం నిర్వాహకురాలు సుజాత తెలియజేశారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా 19 ఆగస్టు : అడ్డాకుల మండలం బలిద్ పల్లి గ్రామానికి చెందిన మేడపల్లి కురుమయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారుడు రాముకి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ. ఎంపీటీసీ వెంకట్రాంరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ఆంజనేయులు, ప్రవీణ్, శ్రీను, మొగిలయ్య మన్యం, శివ, దేవరాజు కృష్ణయ్య, కృష్ణయ్య కురుమూర్తి, కురుమూర్తి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ,ఆగస్టు 19(వాయిస్ టుడే ప్రతినిధి.) రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లాలోని రైతులను ఇబ్బందులకు గురిచెస్తున్న ఇద్దరు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సాయిరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. సుజిత్ పై రైతుల నుండి పలు ఆరోపణలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడ ఆర్డీవో ను విచారణకు ఆదేశించారు. విచారణలో వాస్తవాలు నిజమేనని తేలడంతో కోదాడ తహశీల్దార్ సాయి రాంను బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజిత్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విదంగా సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన విభాగంలో డిప్యుటేషన్ పై పని చేస్తున్న నాగారం తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ షఫీ ఉద్యోగుల నుండి పలు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విచారణలో వాస్తవాలు రుజువు కావడంతో సదురు ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



వాయిస్ మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్ల: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి జడ్చర్ల కేంద్రంలో సర్వేనెంబర్ 477 లో గల మినీ ట్యాంక్ బండ్ కి అభివృద్ధి పనులు చేపట్టాలని మరియు బాలానగర్ మండల కేంద్రంలోని చిన్న చెరువును మినీ ట్యాంక్ బండ్ ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి రెండిటిని అభివృద్ధి చేయాలని కోరిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బాలానగర్ మండలంలో ఉన్న చిన్న చెరువు మినీ ట్యాంక్ బండ్ గా మారుతుంది. దానివలన మండల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అలాగే దాంట్లో అభివృద్ధి పనులలో భాగంగా నడక మార్గాలు, జిమ్, పిల్లల కోసం ఆటస్థలం లాంటివి ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ని కోరారు. జడ్చర్ల కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ కు అభివృద్ధి పనుల్లో భాగంగా నిధులు కేటాయించి సిసి రోడ్లు, వీధి లైట్స్, జిమ్, పిల్లల ఆటస్థలం లాంటివి అతి త్వరలో ఏర్పాటు చేసి దీనిని కూడా అభివృద్ధి చేయాలని మంత్రి ని కోరారు మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే జడ్చర్ బాల్ నగర్ మినీ ట్యాంక్ బండ్లలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జారీ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా రక్షాబంధన్ పండుగ.. అనురాగానికి,ఆప్యాయతకు ప్రతీక



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: అనురాగానికి,ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్...రాఖీ పౌర్ణమి సందర్భంగా యాదగిరిగుట్ట బీసీ కాలనీలలో ఇంటింటా రాఖీ పండుగ జరుపుకున్నారు. చెల్లెలు అన్నలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలవాలని. జీవితాంతం కష్ట సుఖాలలో తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం అని రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, సహోదరత్వాన్ని మరింతగా పెంపొందిస్తుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రేమనుబంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను స్థానికులు గోప్పగా జరుపుకున్నారు

# కాజీపేట నూతన రైల్వే డివిజన్ ను ఏర్పాటుచేయాలి

### రైల్వే బోర్డు నిర్ణయం మేరకు త్వరలోనే కాజీపేట డివిజన్ ఏర్పాటుకు చర్యలు: జీఎం

### దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసిన ఎంపీ,ఎమ్మెల్యే

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: దక్షిణ మధ్య రైల్వేలో మరో డివిజన్ ఉండేలా కాజీపేట డివిజన్‌ను ఏర్పాటు చేయడంలో అన్ని సమర్ధన మరియు ప్రయోజనం ఉందని.. ఈ అంశాన్ని పరిశీలించి కాజీపేటలో నూతన రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి లు సికింద్రాబాద్ జీఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు జీఎం తో సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్



పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని జీఎంకు వినతి పత్రం అందజేశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అనేక రైల్వే పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తి చేయాలని వారు కోరారు. కాజీపేట మరియు వరంగల్ స్టేషన్లు రెండూ భారతీయ రైల్వేలో చాలా ముఖ్యమైన స్టేషన్లు, అవి రైల్వేలోని ఉత్తర మరియు దక్షిణ భారతదేశ భాగాలను కలిపే బహుళ దిశల రైలు ట్రాఫిక్‌తో వ్యవహరిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రధానంగ కాజీపేట స్టేషన్ అభివృద్ధిలో భాగంగా అదనపు ప్లాట్‌ఫారమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ మరియు కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రజల రాకపోకల దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మరియు ఎస్కలేటర్లతో కూడిన మరో రెండు ప్లాట్‌ఫారమ్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. కాజీపేట టౌన్ స్టేషన్‌ను పూర్తి స్థాయి స్టాపింగ్ స్టేషన్‌గా మార్చేందుకు కృషి చేయాలని అభ్యర్థించారు. కాజీపేటలో 3000 మందికి పైగా రైల్వే ఉద్యోగులు మరియు వైద్య సహాయం అవసరమయ్యే రిటైర్డ్ ఉద్యోగస్తులు సమాన సంఖ్యలో ఉన్నారని వారందరి కోసం కాజీపేటలో రైల్వే సబ్-డివిజనల్ హాస్పిటల్ అభివృద్ధి చేయడంతో పాటు అదనపు సిబ్బంది, అదనపు సౌకర్యాలు, నిపుణులైన వైద్యులతో పూర్తిస్థాయి సబ్ డివిజనల్ ఆసుపత్రిని ప్రారంభించేందుకు మరిన్ని నిధులు కేటాయించాలని, ఈ అభివృద్ధి కార్యకలాపాలను వేగవంతం చేయాలని కోరారు. రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ కొత్త భవనం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.